క్లుప్తంగా

ఓటింగ్ యంత్రాలపై అవగాహన అవసరం



వెల్దుర్తిలో అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

వెల్దుర్తి(తూప్రాన్): రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు వస్తున్నందున ఓటింగ్ యంత్రాలపై ఓటర్లందరికీ అవగాహన ఉండాలని తహసీల్దార్ తులసీరాం పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్, వీవీ ప్యాట్లపై మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. 18 ఏళ్లు పైబడిన వారు ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



పెద్దాపూర్‌లో దరఖాస్తు పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్

అల్లాదుర్గం(మెదక్): గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలపై గ్రామాల్లో విచారణ జరుపుతున్నట్లు ఎంపీడీఓ శంకర్ తెలిపారు. గురువారం మండలంలోని గడిపెద్దాపూర్‌లో పరిశీలిస్తున్న కార్యదర్శుల నుంచి ఎంపీడీఓ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో 1935 గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఇందులో కార్యదర్శి రాములు ఉన్నారు.

కాట్రియాల మండల కాంగ్రెస్ నూతన కార్యవర్గం



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్యాంరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడిగా బిల్లం మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సిద్ధరాంలు, ఎల్లం, ప్రధాన కార్యదర్శిగా మద్ది శ్యాములు, కార్యదర్శిగా మద్దూరి సిద్ధరాంలును ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా రాజిరెడ్డి, బాల్‌రాజ్, రమేశ్, శ్రీను, గొల్ల మహేశ్, శ్యామయ్య, చిన్నరాములు, గడ్డం రాజయ్యను ఎన్నుకున్నారు.

పంటల పరిశీలన



రైతుకు సూచనలు చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గోవిందు

తూప్రాన్: పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి రైతులు సాగు చేసిన పంటలను జిల్లా వ్యవసాయాధికారి గోవిందు గురువారం మండల వ్యవసాయ అధికారి గంగుమల్లుతో కలిసి పరిశీలించారు. అధిక దిగుబడులు సాధించేందుకు సస్యరక్షణ చేపట్టాలన్నారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ తదితరులు ఉన్నారు.

టీకాలు తప్పనిసరి


పాపన్నపేట(మెదక్): పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయాలని వెటర్నరీ అసిస్టెంట్ నవీన్ అన్నారు. మండల పరిధిలోని కొత్త, పాత లింగాయపల్లి గ్రామాల్లో గురువారం గేదెలకు, తెల్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు వెటర్నరీ అసిస్టెంట్ తెలిపారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 195 గేదెలు, 96 తెల్ల పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో పశువైద్య అధికారి నాగార్జున పాటిల్, సర్పంచ్ నవీన్ గౌడ్, ఏడుపాయల డైరెక్టర్ సాయిలు, సుధాకర్, సయ్యద్, గోపాల మిత్రలు సాయిలు, బాల్‌రాజు, పాల్గొన్నారు.

'దాడులను సంఘటితంగా ఎదుర్కొవాలి'

గజ్వేల్: దళితులపై దాడులను సంఘటితంగా ఎదుర్కొవాల్సిన అవసరముందని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన దండోరా కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో నేటికీ దళితులపై వివక్ష కొనసాగుతుందన్నారు. సమావేశంలో నాయకులు గుండ్ర నర్సయ్య, దుర్గయ్య, చెక్‌పోస్టు నర్సయ్య, ఈది యాదగిరి, గుండ్ర నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

తినలేక.. పస్తులుండలేక..

434 మంది విద్యార్థులు.. భోజనం అందేది 150 మందికే..



చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాల మైదానంలో టిఫిన్ బాక్సులు తెచ్చుకుని భోజనం చేస్తున్న విద్యార్థులు

చిన్నశంకరంపేట(మెదక్): ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచిగా లేకపోవడంతో విద్యార్థులు తినలేకపోతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో కొందరు విద్యార్థులు భోజనం పాఠశాలలో అందిస్తున్న భోజనం తింటున్నారు. కొందరు విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చిన భోజనాన్ని, మరికొందరు హోటల్లో తింటున్నారు. ఇదీ చిన్నశంకరంపేటలోని జెడ్పీపాఠశాల పరిస్థితి.

మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో చదువుకునేందుకు చిన్నశంకరంపేటతో పాటు కామారం, గవ్వలపల్లి, టీ.మాందాపూర్, ఎస్.కొండాపూర్, జంగరాయి, చందాపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థులు వస్తారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయాల్సిన వీరు రుచిగా లేకపోవడంతో ఇంటి భోజనం లేదా హోటల్ భోజనం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫ



చిన్నశంకరంపేటలోని ఓ హోటల్‌లో టిఫిన్ చేస్తున్న విద్యార్థులు

లితాలు ఇవ్వడం లేదు. ఒక వైపు రాగి జావ.. మరో వైపు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ రుచిలేని భోజనం చేయలేమని మెజారిటీ విద్యార్థులు చెబుతున్నారు. చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి తీసుకొచ్చిన టిఫిన్ బాక్సులనే తినడం కన్పించింది. ఇదే విషయంపై పాఠశాల హెచ్ఎం చంద్రంను ప్రశ్నించగా.. మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు స్థానికులు ఎవరు ముందుకు రావడం లేదన్నారు. దీంతో అక్షయ పాత్ర నుంచి భోజనం తెప్పిస్తున్నట్లు తెలిపారు. పటాన్‌చెరు ప్రాంతం నుంచి భోజనం బాక్సులు తీసుకొచ్చి ఉదయం అందిస్తారని, మధ్యాహ్నం వరకు వాటి రుచితో పాటు అన్నం గట్టి పడుతుండడంతో విద్యార్థులు భోజనం చేయడం లేదన్నారు. 434 విద్యార్థుల్లో చాలామంది విద్యార్థులు పాఠశాలలో భోజనం చేయడం లేదన్నారు. రోజూ 150 మందికి సరిపడ భోజనం మాత్రమే తెప్పిస్తున్నామన్నారు.

పట్టించుకోవడం లేదు



మధ్యాహ్న భోజనం రుచిగా లేకపోవడంతో ఇంటి నుంచే భోజనం తెచ్చుకుంటున్నాం. గతంలో కూడా చాలా సార్లు కూరలు రుచి ఉండడం లేదని చెప్పినా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో మేము ఇంటి నుంచి భోజనం తెచ్చుకొని తింటున్నాం.

10వ తరగతి విద్యార్థులు

అన్నం గట్టిపడుతుంది



పాఠశాలలో అందించే అన్నం గట్టిగా ఉంటుంది. తినలేకపోతున్నాం. అన్నం రాళ్లలా ఉండటంతో కడుపులో అరగడం లేదు. దీంతో ఇంటి నుంచి టిపిన్ బాక్స్ తెచ్చుకుంటున్నాం.

– మోసిన్, 8వ తరగతి

డివిజన్ మంజూరుపై రామాయంపేటలో సంబరాలు

- రామాయంపేటలో ర్యాలీ నిర్వహించిన అఖిలపక్ష ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ కల సాకారమైనందుకు అఖిలపక్ష ప్రతినిధులు గురువారం రామాయంపేటలో సంబరాలు చేసుకున్నారు. ముందుగా వారు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే బాణసంచాలు పేల్చి స్వీట్లు పంచి, పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు మాట్లాడుతూ.. డివిజన్ విషయంలో ప్రజల ఆందోళనకు తలొగ్గిన ప్రభుత్వం డివిజన్ మంజూరు చేసిందన్నారు. డివిజన్ కోసం తారు ఆమరణ దీక్ష చేపట్టానని ఆయన గుర్తు చేశారు. బీజేపీ జిల్లా మహిళా విభాగం కార్యదర్శి పోచమ్మల అశ్విని మాట్లాడుతూ.. డివిజన్ కోసం



రామాయంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

తాము అలుపెరుగని పోరాటం చేశామన్నారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ అందరి కృషితోనే డివిజన్ కల సాకారమైంది. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు దామోదర్, శ్రీధర్‌రెడ్డి, పోచమ్మల శ్రీనివాస్, వినయ్‌సాగర్, దోమకొండ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను అడుక్కునే వారితో పోల్చడం సరికాదు

- టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ

మెదక్: ఎన్నికలు రాగానే ప్రతిపక్షాలు కళ్లాల వద్ద అడుకునే వారిలా వస్తారంటూ సీఎం ఎద్దేవా చేయటం సరికాదని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీలనే మళ్లీ చెప్పి అబద్దాల సీఎంగా గుర్తింపు తెచ్చుకున్నాడని ఎద్దేవా చేశారు. గతంలోనే మెదక్ రింగ్ రోడ్డు, టూరిజం ప్యాకేజి కింద ఏడుపాయలకు రూ.100 కోట్లు, ఘనాపూర్ ప్రాజెక్టు ఎత్తు పెంపునకు నిధులు ఇచ్చానని చెప్పిన సీఎం నిజం తెలుసుకొని చెబితే బాగుండేదన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు ఎత్తు పెంచిన దాఖలాలు లేవని పేర్కొ



మాట్లాడుతున్న మ్యాడం బాలకృష్ణ

న్నారు. మిషన్ భగీరథ పైపులైన్ల కోసం రోడ్లు తవ్వి ఎక్కడివి అక్కడే వదిలేయటంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటిని వెంటనే సరిచేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంటన పీసీసీ నాయకుడు సుప్రభాత్‌రావు, నాయకులు రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం అవస్థలు



నర్సాపూర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద క్యూలో ఉన్న రైతులు

నర్సాపూర్: యూరియా కోసం రైతులు పడిగాపులు పడుతున్నారు. నర్సాపూర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద యూరియా విక్రయించడంతో రోజూ రైతులు అక్కడికి వచ్చి బారులు తీరుతున్నారు. కొన్ని రోజులుగా యూరియా రసాయనిక ఎరువు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో పలు ఫర్టిలైజర్ డీలర్ల దుకాణాలు ఉన్నా.. యూరియా ఎరువును ఆయా దుకాణాల్లో అమ్మనందున మండలంలో యూరియా కొరత ఏర్పడింది. ఎరువుల డీలర్లు యూరియాను అమ్మడం లేదు. దీంతో యూరియా తెచ్చి విక్రయిస్తున్న సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులు బారులు తీరి అవస్థలు పడుతున్నారు. కాగా గురువారం 450 బస్తాల యూరియా వచ్చిందని ప్యాక్స్ సీఈఓ వెంకటస్వామి చెప్పారు.

టికెట్ కోసం దరఖాస్తు

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీకి 32 ఏళ్లుగా సేవ చేస్తున్న తనకు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మండల కాంగ్రెస్ నాయకుడు గోపాల్‌రెడ్డి కోరారు. గురువారం మండలంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసివెళ్లిన ఆయన గాంధీ భవన్‌లో కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేశారు. చిన్నశంకరంపేట ఎంపీపీగా తన భార్య ఆవుల భాగ్యలక్ష్మి పనిచేస్తున్నారని, తనకు టికెట్ కేటాయిస్తే మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. తాను 32 ఏళ్లుగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా, పీఏసీఎస్ చైర్మన్‌గా, డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్‌గా, విపత్కర పరిస్థితిల్లో ఎన్నికైనట్లు ఎంపీపీగా ప్రజలకు సేవలందించాలన్నారు.



దరఖాస్తు అందిస్తున్న ఆవుల గోపాల్‌రెడ్డి

కలుపు మొక్కలతో అనర్థాలు



గౌతాపూర్ పాఠశాలలో వయ్యారిభామ మొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): వయ్యారిభామ (పార్థీనియం) కలుపు మొక్కతో ఎన్నో అనర్థాలు ఉంటాయని, అలాగే మానవులకు, జీవ వైవిధ్యానికి ఎంతో నష్టం జరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు అన్నారు. గురువారం చిలప్‌చెడ్ మండలంలోని గౌతాపూర్ గ్రామంలో వారు ఏరువాక కేంద్రం, సంగుపేట ఆధ్వర్యంలో వయ్యారిభామ మొక్కతో జరిగే అనర్థాల గురించి, పాఠశాల విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ హానికరమైన మొక్క బంజరు భూములు, రోడ్ల పక్కన, నీటి ప్రవాహాలు, సాగు భూములు, పచ్చిక భూముల్లో ఎక్కువగా కనిపిస్తాయన్నారు. ఈ మొక్కలో పార్థినిన్, హిస్టిరిన్ వంటి రసాయనాలు ఉంటాయని, ఇవి జీవ వైవిధ్యానికి హాని చేస్తాయన్నారు. ముఖ్యంగా జంతువుల్లో చర్మవ్యాధులు, నోటిపూత వంటి సమస్యలు, మానవులకు ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయన్నారు. ఈ మొక్క నివారణకు అట్రాజిన్ 5 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. మొక్క మొలకెత్తితే 15 నుంచి 20 రోజుల అనంతరం 5 నుంచి 7 ఎంఎల్ పారాక్వాట్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థులు సిద్దార్థ, విద్యాసాగర్, సత్యనారాయణ, హరీశ్, హరీశ్‌యాదవ్, గ్రామస్తులు ఉన్నారు.

మంత్రి ఇంటి ఎదుట నాయకుల బైఠాయింపు

నర్సాపూర్: మంత్రి ఇంటి ఎదుట అధికార పార్టీ నాయకులు టికెట్ కోసం బైఠాయించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఇంటి ఎదుట నర్సాపూర్ నియోజకవర్గంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బైఠాయించారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలతో కూడిన కటౌట్లను పట్టుకొని నర్సాపూర్ టికెట్‌ను మదన్‌రెడ్డికి ఇవ్వాలని నినాదాలు చేశారు. కాగా మంత్రి స్పందిస్తూ.. నర్సాపూర్ టికెట్ మదన్‌రెడ్డికి కేటాయించాలన్న మీ అభ్యర్థనను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. మంత్రి హామీతో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు అక్కడి నుంచి వెనుదిరిగారు.



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కేంద్ర పథకాలను వివరించాలి

- ప్రపంచంలోనే భారత్ నంబర్‌వన్

మెదక్: మోదీ పాలనలో భారత దేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థాయిలో ఉందని, చంద్రయాన్-3ని విజయవంతంగా చంద్రుడిపైకి పంపిన ఘనత మోదీకి దక్కిందని కర్ణాటక కాపు నియోజకవర్గం ఎమ్మెల్యే గుర్రం సురేశ్‌శెట్టి పేర్కొన్నారు. బీజేపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రవాస యోజన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మోదీ ప్రవేశపెట్టిన పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మెదక్ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేస్తున్నామని ఇప్పటికి మూడు సార్లు హామి ఇచ్చారన్నారు. గతంలో పట్టణం చుట్టూ రింగ్‌రోడ్డు వేస్తున్నట్లు ప్రకటించి మళ్లీబహిరంగ సభలో ప్రకటించటం ఎంత వరకు సమంజసమన్నారు. టూరిజం ప్యాకేజీ కింద ఏడుపాయలకు రూ.100 కోట్లు విడుదల చేస్తునట్టు గతంలో చెప్పిన సీఎం మళ్లీ అదేహామీని ప్రకటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి బీజేపీని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి రాజశేఖర్, నందు జనార్ధన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, రాంచరణ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అవినీతి అంతం

కొడిపల్లి(నర్సాపూర్): బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణలో అవినీతి అంతం అవుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జి, బీజేపీ యూపీ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వర్‌సింగ్ అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్యే గుర్రం సురేశ్‌శెట్టి

గురువారం కొడిపల్లి, చిలప్‌చెడ్ మండల బీజేపీ సమావేశం కొడిపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రాకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలులేవని ఆరోపించారు. పీఎం ఫసల్ బీమా యోజన అమలు చేయకపోవడంలేదన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరిగాయని, మహిళలకు రక్షణలేదన్నారు.

ఉపాధ్యాయులకు ఐఆర్‌ను విడుదల చేయాలి



సభ్యత్వ నమోదులో ఉపాధ్యాయులు

తూప్రాన్: ప్రభుత్వం వెంటనే ఐఆర్ ప్రకటించి, పీఆర్ఎస్ కమిటీని నియమించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలను మండలములోనీ యావపూర్, ఘణపూర్, ఇమాంపూర్, అల్లాపూర్, పోతరాజ్‌పల్లి, రావెల్లి, బ్రాహ్మణపల్లి, పడాలపల్లి, నాగులపల్లి, ఇస్లాంపూర్, మల్కాపూర్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, పద్మ, మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, సుదర్శన్, నాయకులు పరమేశ్వరచారి, ప్రవీణ్, శ్రీనివాస్, కిష్టయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ దళితబంధు ఇవ్వాలి

టేక్మాల్(మెదక్): మండలంలోని ఎలకుర్తి గ్రామంలో ఉన్న దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని కోరుతూ గురువారం టేక్మాల్ మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీఓ భారతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో ఎంతో మంది దళిత కుటుంబాలు ఉన్నాయని, అందరూ నిరుపేద కుటుంబ సభ్యులమేనన్నారు. అయినప్పటికీ గ్రామంలో 10 మందికి మాత్రమే దళితబంధు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ దళితబంధు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. కొందరికే దళితబంధు ఇవ్వడంతో గ్రామంలో విభేదాలు ఏర్పడి గొడవలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలు అందరికీ వర్తించేలా చూడాలని వివక్ష చూపొద్దన్నారు.



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న ఎలకుర్తి దళితులు

సంక్షిప్త వార్తలు

నేటి నుంచి బంగారమ్మ ఉత్సవాలు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకంటి బంగారమ్మ ఉత్సవాలను శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఘటం ఊరేగింపు, శనివారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆదివారం బోనాలు, సోమవారం రంగం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు ఆలయాన్ని అందంగా రంగురంగుల దీపాలతో అలంకరించారు.

ఆర్థిక సాయం

చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి దళితవాడలో బోర్‌మోటార్ కోసం పీసీసీ ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెంటారెడ్డి, శ్రీనంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బలరాం, బోయిని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్దాం



రామాయంపేటలో గాలిలో బెలూన్లు వదులుతున్న విద్యార్థులు



చేగుంట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



మెదక్‌లో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతున్న విద్యార్థులు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్

మెదక్ కలెక్టరేట్: శాస్త్రీయ విజ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్దామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని న్యూ బస్‌స్టేషన్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో గాల్లోకి బెలున్స్ ఎగురవేశారు. శాస్త్రీయ విజ్ఞానం నినాదాలతో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, నాయకులు కార్తీక్, రాజు, వనిత, ప్రవళిక విద్యార్థులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): చంద్రయాన్-3 ప్రయోగంతో భారతదేశం ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ అన్నారు. చంద్రయాన్ సక్సెతో ఆయన గురువారం రామాయంపేటలో పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. సైన్స్‌ను దూరం పెడుతున్న సమాజానికి ఇస్రో శాస్త్రవేత్తలు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. అంతకుముందు సంఘం ప్రతినిధులు విద్యార్థులతో కలిసి గాలిలో బెలున్లు



వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేటలో..

వదిలారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు నాగరాజు, నాయకులు వేణు, నవీన్, బాబు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చంద్రయాన్ విజయోత్సవాలు నిర్వహించారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం రాజేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చంద్రయాన్ చిత్రపటాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయి



కుర్తివాడ ఉన్నత పాఠశాలలో ..

పేటలోని ఉన్నత పాఠశాలలో చంద్రయాన్ – 3 విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): చంద్రయాన్ – 3 బుధవారం ప్రత్యక్ష ప్రసారాన్ని కుర్తివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఉపాధ్యాయులు చూపించారు. కార్యక్రమంలో హెచ్ఎం అంజాగౌడ్, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.